# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.29.09.2025.

## మూలానక్షత్రంనేపధ్యంలో పటిష్టమైన బంధోబస్త్ - స్వయంగా పర్యవేక్షిస్తున్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఎస్.ఎస్.గార్లు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగింది. మూలా నక్షత్రం నేపధ్యంలో ఆధానంగా మరో 1400 మంది సిబ్బందితో 200 రోప్ పార్టీలను ఏర్పాటు చేసి భక్తులలో ఎక్కడా తొక్కిసలాట జరుగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి ధర్శనం అయ్యేవిధంగా బందోబస్తు ప్రణాళిక వేయడం జరిగింది.

ఈ రోజు ఎనిమిదవ రోజు ఆశ్వీజ శుద్ధ సప్తమి సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకృత అమ్మవారి ధర్శనం చేసుకోవడానికి భక్తులు రాత్రి నుండే ఆదిక సంఖ్యలో విచ్చేసినారు. ఈ క్రమంలో క్యూ లైన్లు, హోల్డింగ్ ఏరియాలలోని 32 కంపార్ట్ మెంట్ లు అన్నీ పూర్తిగా భక్తులతో నిండిన అనంతరం మిగిలిన భక్తులను కార్పస్ బ్రిడ్జ్ నుండి గద్ద బొమ్మ సెంటర్ వరకు భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు రోప్ పార్టీ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపధ్యంలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు అర్ధరాత్రి నుండి హోల్డింగ్ ఏరియాలను, క్యూ లైన్ లను, కార్పస్ బ్రిడ్జ్, గద్ద బొమ్మ సెంటర్ వరకు స్వయంగా పర్యవేక్షిస్తూ అక్కడ విధులు నిర్వహించే అదికారులకు మరియు సిబ్బందికి భక్తులతో సంయమనం గా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా భక్తులతో మాట్లాడుతూ... ఏమైనా అసౌకర్యం కలిగితే వెంటనే మీ దగ్గర లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ అసౌకర్యం తెలియజేయాలని తెలిపారు.

అదేవిధంగా కుమ్మరిపాలెం సెంటర్ నుండి అమ్మవారి టెంపుల్ వరకు ఉన్న క్యూ లైన్లలో మరియు అక్కడ ఏర్పాటు చేసిన హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేయడం జరిగింది.

* * *